దాహార్తితో అల్లాడుతున్న 27వ వార్డు ప్రజలు

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం పట్టణం మున్సిపల్ వర్కర్స్ కాలనీ 27వ వార్డులో సుమారు పది పదిహేను రోజుల నుండి మంచినీరు కుళాయిల నుంచి నీరు రావడం లేదని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. స్థానిక కౌన్సిలర్, అధికారులకు ఎన్నిసార్లు తమ గోడు విన్నవించుకున్నా పట్టించుకునే నాధుడు లేడని మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు మొద్దు నిద్ర వీడి తమ గొంతు తడిపి దాహార్తి తీర్చాలని కోరుతున్నారు.

భువనేశ్వరిని కలిసిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర-దేవరపల్లి: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరిని గోపాలపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేతలు శనివారం రాజమహేంద్ర వరంలో కలిశారు. నారా చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆమెకు సంఘీభావం తెలియజేయటానికి నియోజక వర్గానికి చెందిన దేవరపల్లి గోపాలపురం నల్లజర్ల ద్వారకాతిరుమల మండలాలకు చెందిన దేశం నేతలు కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నారా చంద్రబాబును వైసిపి ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిందని అన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు పై తప్పుడు కేసులు బనాయించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరికి సంఘీభావం తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని తెలిపారు మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుతో పాటు మాజీ జడ్పిటిసిలు కొయ్యలమూడి సుధారాణి, కొట్టూరు అనంతలక్ష్మి, దేవరపల్లి మండల తెలుగుదేశం మాజీ అధ్యక్షుడు కొయ్యలమూడి చినబాబు, నల్లజర్ల మండల మాజీ దేశం అధ్యక్షుడు ఏలేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు ఏదైనా జరిగితే ప్రభుత్వానిదే బాధ్యత

విశాలాంధ్ర - గోకవరం : మండల కేంద్రం గోకవరంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోగ్యం పై తెలుగుదేశం నాయకులు, కాకినాడ జిల్లా డాక్టర్స్ విభాగ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి పాలూరి బోసు బాబు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బోసు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,జగ్గంపేట మాజీ శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి ఇప్పటికి 36 రోజులు అవుతుందని, ఆయన ఆరోగ్య పరిస్థితి సరిగ్గా లేదని ఆరోగ్య పరిస్థితి పట్ల ప్రభుత్వం కక్షపూరితంగానే వ్యవహరిస్తున్నదని అన్నారు. కార్పొరేట్ ఆస్పత్రిలో అడ్మిట్ చేసి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాల్సిన అధికారులు ఆయన విషయంలో ఇవేమీ పాటించడంలేదని విమర్శించారు. టిడిపి, జనసేన కలిసి పోటీ చేస్తే వైసిపికి భయం ఎందుకని ఆయన ప్రశ్నించారు. రాబోవు కాలంలో టిడిపి, జనసేన పార్టీలు భారీ మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేయడం తథ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బోస్‌తో పాటు టౌన్ కన్వీనర్ పోసిన ప్రసాద్ పాల్గొన్నారు.

రాజేష్ కుటుంబాన్ని పరామర్శించిన మోషేనురాజు

విశాలాంధ్ర-కొవ్వూరు : వైఎస్ఆర్ సీపీ పట్టణ నాయకులు కప్పల రాజేష్ కుటుంబాన్ని శని వారం శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు పరామర్శించారు. ఇటీవల రాజేష్ మాతృమూర్తి పాప యమ్మ మృతి చెందారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబాన్ని మోషేను రాజు పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి, మాజీ వైస్ చైర్మన్ హరి చరణ్, భావన రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కుల దూషణ చేసినవారిపై చర్యలు తీసుకోకపోతే ఉద్యమం

విశాలాంధ్ర - అన్నవరం : అన్నవరం పాత బస్టాండ్ సమీ పంలో శుక్రవారం మోటార్ సైకిల్ పై వెళ్తున్న కాకినాడ గంగ రాజేశ్వరరావు పై అన్నవరంనకు చెందిన ఇరువురు వ్యక్తులు కులం పేరుతో దూషించి దౌర్జన్యం చేశారంటూ అన్నవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసి 24 గంటలు అయినా పోలీసులు పట్టించుకోకపోవడంతో కాకినాడ జిల్లా నాయి బ్రాహ్మణ సంఘ కార్యవర్గంతో పాటు జిల్లా ప్రాంత మండల అధ్యక్ష, కార్యదర్శులు పెద్ద ఎత్తున శనివారం అన్నవరం పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పోలీసుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ పోలీసులు తక్షణం కఠిన చర్యలు తీసుకోవాలని కాకినాడ జిల్లా సంఘం తరపున ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులకు రక్షణ చట్టంగా ఉన్నా భయం అనేది లేకుండా బహిరంగ దూషణ చేయడం దారుణం అన్నారు. బాధితుడు కాకినాడ గంగ రాజేశ్వరరావు తండ్రి దేవి లాడ్జి సమీపంలో ఈ విషయమై దౌర్జన్యం చేసిన వ్యక్తులను నిలదీయగా కుల దూషణకు పాల్పడడమే కాకుండా అసభ్యకరంగా ప్రవర్తించారని అన్నారు. ఇటువంటి దాదాగిరి వ్యక్తులను వెంటనే అరెస్టు చేయకపోతే జిల్లా వ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కింతాడ సత్యనారాయణ, వెదురు పావులూరు తాతాజీ, జిల్లా ఉపాధ్యక్షులు ఎంఎస్ సత్యనారాయణ, అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ట్రస్టీ మెంబర్ దోమాడ సుందరరావు, శంఖవరం మండల అధ్యక్షుడు డి సూరిబాబు, రౌతులపూడి మండలం అధ్యక్షుడు ఏఎస్ఎన్‌వి రమణ, పత్తిపాడు మండల అధ్యక్షుడు కే ప్రసాద్, అన్నవరం దేవస్థానం నాయి బ్రాహ్మణ సంఘం ప్రెసిడెంట్ ఎంవి రమణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో టీడీపీ గుండెల్లో గుబులు

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : వైసీపీ ప్రభుత్వం సీఎం జగన్ చేపడుతున్న సంక్షేమ పథకాలతో టిడిపి ప్రభుత్వం బెంబేలెత్తిపోతున్నదని, పథకాలను చూసి పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ సహించలేకపోతున్నారని పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. యు కొత్తపల్లి మండలం కొమరగిరి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా కొమరగిరి గ్రామ సచివాలయం-2 పరిధిలో ఎమ్మెల్యే పెండెం దొరబాబు పర్యటించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఎమ్మెల్యేను నిలదీసిన సర్పంచ్ సత్యశ్రీ : గ్రామంలో జరుగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం తనకు చెప్పలేదంటూ సర్పంచ్ సత్యశ్రీ కంటతడి పెట్టారు. గ్రామంలో జరుగుతున్న కార్యక్రమాన్ని నిలిపేందుకు సత్యశ్రీ ఉండగా, ఈలోగా వైసిపి నాయకులు సుదర్శన్, కారే శ్రీనివాసరావు వారిద్దరూ కలిసి సర్పంచికి నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. సర్పంచ్ కన్నీరు మున్నీరుగా విలపిస్తూ గ్రామాల్లో ఇంకా సమస్యలు ఉన్నాయి, మీ ఇష్టానుసారంగా వచ్చి తిరిగేస్తే ఎలా తనకు కూడా సమాచారం ఇవ్వాలి కదా అని ఆమె నాయకులపై ఆవేదన వ్యక్తం చేశారు.

బాబుతో నేను

విశాలాంధ్ర - పి గన్నవరం : టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ పి గన్నవరం మండలం లంకల గన్నవరం గ్రామంలో టిడిపి నాయకులు బాబుతో నేను కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు పాల్గొని మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి చంద్రబాబును జైలుకు పంపిందన్నారు. రాష్ట్ర ప్రజలందరూ చంద్రబాబుకే మద్దతుగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తోలేటి సత్తిబాబు, ఎంపీటీసీ అవనిగడ్డ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో పశువుల ఆసుపత్రి

- కనీస మరమ్మతులకు నోచుకోని భవనం
- అరకొర సదుపాయాలతో వైద్యం

విశాలాంధ్ర - సీతానగరం: పశువుల ఆసుపత్రి శిథిలావస్థకు చేరింది. మండలంలో చినకొండేపూడి గ్రామ పంచాయతీలో గల పశు వుల ఆసుపత్రి కొన్ని దశాబ్దాలుగా మూగ జీవాలకు వైద్య సేవలు అందిస్తున్నది. కొన్ని సంవత్సరాలుగా కనీస మరమ్మతులకు నోచుకోని భవనంలోనే రైతులు పాడి పశు వులకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ వైద్యశాలలో అరకొర సదుపాయాలు ఉండడంతో పశువులకు సరైన వైద్యం అందడంలేదని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా ఉన్న 21 పంచాయతీల్లో ఎక్కువ శాతం రైతులు పాడి సంపదపై ఆధారపడి జీవనం సాగిస్తుండడం గమనార్హం. మండలంలో రెండు పశు వైద్య శాలలు వైద్య సేవలు అందిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం రెండు వైద్యశాలకు ఒక వైద్యుడు మాత్రమే ఉన్నాడు. ఈ వైద్యుడు కూడా తుని నుండి అదనపు బాధ్యతలు క్రింద వెదుళ్ళపల్లి, చినకొండేపూడి గ్రామాల వైద్య శాలలకు సేవలు అందిస్తున్నారు. ఈ అదనపు బాధ్యతల వలన వైద్యులు అప్పుడప్పుడు మాత్రమే అందుబాటులో ఉంటున్నారని రైతులు పేర్కొంటున్నారు. ఈ సమస్య పై అధికారులు, నాయకులు స్పందించి భవనానికి కనీస మరమ్మతులు చేసి పశువులకు నిత్యం వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ట్రస్ట్ మల్టీ స్పెషాలిటి హాస్పటల్స్‌కు 'టైమ్స్ బిజినెస్ అవార్డ్స్'

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : ట్రస్ట్ మల్టీ స్పెషాలిటి హాస్పటల్స్‌కు "టైమ్స్ బిజినెస్ అవార్డ్స్" రావడం పట్ల తమపై మరింత బాధ్యత పెంచిందని ట్రస్ట్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డైరెక్టర్ డాక్టర్ రామకృష్ణ తెలిపారు. స్థానిక సర్పవరం జంక్షన్ ట్రస్ట్ హాస్పిటల్ ప్రాంగణంలో ఎండి కళ్యాణ చక్రవర్తి అధ్యక్షతన సంస్థ డైరెక్టర్ డాక్టర్ రామకృష్ణ ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్కే మాట్లాడుతూ ఆంధ్రాలోనే ప్రతిష్ఠాత్మకరమైన "బెస్ట్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్స్ అవార్డు" అందుకున్న సందర్భముగా హాస్పటల్ యాజమాన్యానికి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు నాణ్యమైన వైద్యం అందించడం ట్రస్ట్ హాస్పిటల్ ముందు ఉంటుంది అనడానికి ఇది ఒక సేవలకు నిదర్శనమని తెలిపారు. భవిష్యత్తులో ట్రస్ట్ మల్టీ స్పెషాలిటి హాస్పటల్స్ మరిన్ని సేవలు అందిస్తామని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి నిధుల కోసం వినతిపత్రం

విశాలాంధ్ర - అయినవిల్లి : మండలంలోని ముక్తేశ్వరం కె. జగన్నాథపురం రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ అయినవిల్లి జడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాస్ రాజంపేట ఎంపీ, ఉభయగోదావరి జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి వినతిపత్రం సమర్పిం చారు. శనివారం రాజమహేంద్రవరం గెస్ట్‌హౌస్‌లో మిథున్ రెడ్డిని జడ్పీటీసీ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి ఆ రోడ్డు చాలా కాలంగా మరమ్మ తులకు నోచుకోక అధ్వా న్నంగా తయారైందని, ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని వివరించారు.

కొనసాగుతున్న టీడీపీ నిరసన

విశాలాంధ్ర - కాకినాడ సిటీ : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి 36రోజులుగా జైలులో నిర్బంధించినందున ప్రతి రోజు నిరసన కార్యాక్రమంలో భాగంగా శనివారంమాజీ మేయర్ & కాకినాడ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్ ఆధ్వర్యంలో గాంధీనగర్, గాంధీపార్కు వద్ద చంద్రబాబు త్వరగా కోలు కోవాలని, అయన త్వరగా విడుదల కావాలని గాంధీ విగ్రహానికి విన్నవించారు. అనంతరం బాబుతో నేను అనే నినాదంతో ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ గాంధీ పార్కులో ప్రజలకు చంద్రబాబు పై జరిగిన కుట్రను, ఆంధ్ర రాష్ట్రానికి బాబు చేసిన అభివృద్ధిని కరపత్రాలు రూపంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పార్వతి, సత్య, గుజ్జు అనురాధ, ప్రసన్న,రిక్క లక్ష్మి, పెమ్మాడి సీత,టేకుమూడి అమల, రేలంగి వరలక్ష్మి, కనకం, దుర్గ, సత్యవతి, నిర్మల, రమణ, భ్రమరాంబ, కాసులమ్మ తదితరులు పాల్గొన్నారు.

మిత్రుని కుమార్తెకు కొండబాబు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - శంఖవరం : తన మిత్రుడు మైనం రామకృష్ణ కుమార్తె చదువు నిమిత్తం రూ. 10వేలు గాది కొండబాబు అందజేశారు. సంపాదించ డమే గొప్ప కాదు సంపా దించిన దానిలో పరులకు సహాయం చేయడమే గొప్ప విషయమని మనిషి పుట్టిన తరువాత సమాజ సేవలో పాల్గొన్నప్పుడే మనిషి జీవితానికి సార్థకత ఏర్పడుతుందన్నారు. కొండబాబు తనయుడు సాయి వెంకటశ్రీ అభినవ్ పుట్టినరోజు సందర్భంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువు చున్న చక్రదర్శినికి ఆర్థిక సహాయాన్ని శనివారం శంఖవరంలోని 1989 -90 సంవత్సరంలో పదవ తరగతి కొండబాబుతో చదువుకున్న మిత్రుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సహచర మిత్రులు కుసుమంచి లక్ష్మణరావు, దాసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చంద్రబాబుకు ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్యం అందించాలి

విశాలాంధ్ర - రాజానగరం : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారని,ప్రత్యేక వైద్య నిపుణులతో కార్పొరేట్ ఆసుపత్రిలో తక్షణమే వైద్యం అందించాలని టిఎన్టియుసి జిల్లా అధికార ప్రతినిధి దాసరి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని దివాన్ చెరువు గ్రామంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చం నాయుడు ఆదేశాల మేరకు, టిఎన్టియుసి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో,నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బొడ్డు వెంకట రమణ చౌదరి నేతృత్వంలో బాబుతో నేను అనే అంశం పై వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ సమావేశంలో టిఎన్టియుసి మండలాధ్యక్షులు చిలకసాని రాంబాబు,శీలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ నియంత పాలనను అంతమొందిస్తాం

విశాలాంధ్ర - కరప : జగన్మోహన్ రెడ్డి నియంత పాలనను రాబోవు ఎన్నికల్లో అంతమొందిస్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. కరప మండలం గురజానపల్లి గ్రామంలో బాబుతో నేను కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ శ్రేణులతో నిర్వహించామని, ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసినట్టు తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును జైల్లో పెట్టించి తన ఆరోగ్యం పట్ల సీఎం జగన్ ఉదాసీనత చూపుతున్నారని, చంద్రబాబుకు ఏం జరిగినా జగన్మోహన్ రెడ్డి బాధ్యత వహించవలసి ఉంటుందని మాజీ శాసన సభ్యురాలు పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంపన కన్నారావు, పప్పినీడి చినబాబు, వై. సుకుమార్, శుభ మహేష్, రాము, గండి వెంకటేశ్వరరావు, సింహాద్రి, నాగబాబు,చిన్న, తదితర నాయకులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మార్కెట్‌కు నాణ్యమైన పంట పండించాలి

విశాలాంధ్ర - గోపాలపురం : వర్జీనియా పొగాకు రైతులు అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా నాణ్యమైన పంటను పండించాలని టొబాకో బోర్డు రీజనల్ మేనేజర్ ఎం.ఆదిశేషయ్య రైతులకు సూచించారు. శనివారం గోపాలపురం టొబాకో బోర్డు రైతులకు పరిమితి పంట, ప్రత్యామ్నాయ పంటలపై, పంట మార్పిడి పై, అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రీజనల్ మేనేజర్ ఆది శేషయ్య మాట్లాడుతూ పొగాకు బోర్డు అనుమతించిన అనుమతి మేరకే బ్యారన్ ఒక్కటికి నాలుగు ఎకరాల విస్తీర్ణంలో 35 క్వింటాలుకు మించి పంట పండించ వద్దని, అదనంగా పండిస్తే సరైన గిట్టుబాటు ధర కోల్పోతామని అన్నారు. గత ఏడాది మార్కెట్ను దృష్టిలో ఉంచుకొని అదనపు పంట పండిస్తే ఇబ్బందులు తప్పవని అన్నారు. పొగాకు బోర్డు పరిశోధన శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ నందకిషోర్, డాక్టర్ అచ్యుత రాజులు మాట్లాడుతూ వర్జినయ పొగాకు రైతులు ప్రత్యామ్నాయ పంటలు , వేరుశనగ, సోయా చిక్కుడు,మొక్కజొన్న పంటలపై అవగాహన కల్పించారు.వర్జీనియ పొగాకు పంట పండించేటప్పుడు రసాయనిక ఎరువులు వాడవద్దని సేంద్రియ ఎరువులు వాడి అధిక దిగుబడులు సాధించుకోవాలని సూచించారు. శాస్త్రవేత్తలు, టు బాకో బోర్డు అధికారులు సిఫార్సు చేసిన ఎరువులను మాత్రమే వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం వేలం నిర్వహణ అధికారి. అమూల్ డి శ్యామ్, సీనియర్ గ్రేడింగ్ ఆఫీస్ పి హేమస్మిత, ఎంపీపీ.ఉండవల్లి సత్యనారాయణ కొవ్వూరు డివిజన్ వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, రైతు సంఘం అధ్యక్షులు పిన్నమనేని మధు,మోహన్, ఇల్లూరి రాంబాబు, పరిమి జగదీష్, గద్దె శేషగిరిరావు, గోపాలపురం సొసైటీ చైర్పర్సన్, కూసం రామ్మోహనరెడ్డి, టొబాకొ బోర్డుక్షేత్రస్థాయి, సిబ్బంది. రైతులు పాల్గొన్నారు.

'కమ్యూనిస్టుపార్టీ - పని విధానం'పై వర్క్‌షాపు

విశాలాంధ్ర- రాజమహేంద్రవరం : కమ్యూనిస్టుపార్టీ - పని విధానం అనే అంశంపై ఈనెల 18వతేదీ బుధవారం వర్క్‌షాపు నిర్వహించనున్నారు. రాజమహేంద్రవరం సీపీఐ కార్యాలయంలో సాయంత్రం 4 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి హాజరుకానున్నారు. చిట్టూరి ప్రభాకర్‌చౌదరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల బాధ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని ఫౌండేషన్ అధ్యక్షులు తాటిపాక మధు, ప్రధాన కార్యదర్శి కుంద్రపు రాంబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టండి

అధికారులకు కమిషనర్ నాగ నరసింహారావు ఆదేశం

విశాలాంధ్ర - కాకినాడ : పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక స్మార్ట్ సిటీ కార్యాలయంలో యూజర్ చార్జీలు, ఆస్తి పన్నులు, నీటి మీటర్ల బకాయిల పై కమిషనర్ అధికారులతో సమీక్షించారు. డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, ఆర్వోలు, డిఈలు, ఏఈలు, సచివాలయ అడ్మిన్లు, ఎమినిటీ కార్యదర్శులు, శానిటరీ సూపర్వైజర్లు,ఇన్స్పెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కాకినాడ కార్పొరేషన్ పరిధిలో నీటి మీటర్ల బకాయిలకు సంబంధించి రూ.నాలుగు కోట్ల వరకు వసూళ్లు కావలసి ఉందన్నారు. బకాయిదారులకు ఇప్పటికే నోటీసులు ఇచ్చామని, స్పందించని వారి కుళాయి కనెక్షన్లను కట్ చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం 20 కుళాయి కనెక్షన్లను తొలగించామని, నోటీసులకు స్పందించని బకాయి దారులపై మరిన్ని కఠిన చర్యలకు సిద్ధం కావాలని ఆయన సూచించారు. ముఖ్యంగా నీటి మీటర్ల బకాయిల వసూళ్ల కోసం నెల రోజులపాటు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రతి బుధవారం చేసే స్పెషల్ డ్రైవ్ ద్వారా మొదటి వారంలోనే యూజర్ చార్జీలు వసూలు అయ్యేలా ఆయా సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో కార్పొరేషన్ రెవెన్యూ అధికారులు చెక్కా రమణ, ఎంఎస్ నిర్మల, శానిటరీ సూపర్వైజర్లు జిలాని, రాంబాబు, డీఈ సుబ్బారావు, పలువురు ఏఈలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-గోకవరం : తల్లీ, పిల్లల ఆరోగ్యం మా లక్ష్యం అనే భావనతో విజయవాడ బ్లాసమ్స్ హాస్పిటల్, గోకవరం సుప్రజా క్లినిక్ సంయుక్తంగా ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం ఉదయం 9:30 గంటల నుంచి మధ్యా హ్నం 2:00 గంటల వరకు ఆర్టీసీ.కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న సుప్రజా క్లినిక్‌లో నిర్వహించ నున్నట్టు డాక్టర్ చినబాబు తెలి పారు. ఈ కార్యక్ర మంలో చిన్న పిల్లలకు, స్త్రీలకు సంబంధించిన వ్యాధులకు తగు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉచిత వైద్యాన్ని గోక వరం పరిసర ప్రాంత ప్రజలు వినియో గించుకోవాల్సిందిగా చినబాబు కోరారు.

PUBLICATION

IN THE COURT OF THE HON'BLE II ADDL DIST COURT : Dr. B. R. AMBEDKAR KONASEEMA DIST: AMALAPURAM

EP No.186 of 2018 In AC No: 190 of 2014

Between:

Shriram Transport Finance Co., Ltd. Amalapuram Branch, rep by its GPA holder **I.Sai Subrahmanyam** ...D Hr.

Vs

Kudupudi Ramesh & another ...J.Drs

2nd JDr: Dangeti Naga Veera Venkata Satyanarayana, S/o. Veera Raghavulu, D.No:3-94/A, Penumalla, Katrenikona(M).

The above named D Hr company has instituted the above EP against you, and the same stands posted to **16-10-2023** at 10.30 A M for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any,failing which the matter will be heard and determined in your absence exparte as per Law.

//by the orders of the Hon'ble court//

V.R.Vidya Sankaram (VRVS)

Amalapuram Advocate, Amalapuram

Dt.14-10-2023 98492 93793

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

ప్రభుత్వ నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతలపూడి సునీల్ డిమాండ్

విశాలాంధ్ర- రాజమహేంద్రవరం రూరల్ : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నారాయణ శ్రీ చైతన్య, భాష్యం శ్రీ దుర్గ, ప్రతిభ, ఆదిత్య తదితర విద్యాసంస్థలపై చర్యలు తీసు కోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతలపూడి సునీల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండవ శనివారం సెలవు ప్రకటించినప్పటికీ ఏమాత్రం లెక్కచేయకుండా ప్రైవేట్ విద్యా సంస్థలు యధావిధిగా క్లాసులు నడపడంతో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అక్కడికి వెళ్లినట్టు తెలిపారు. నగరంలో విద్యాశాఖ అధికారులు లేరా అని ఆయన ఎద్దేవా చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థలకు విద్యాశాఖ అధికారులు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికా రులు ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో డిఈఓ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

ఆసుపత్రి అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - తాళ్లపూడి : ప్రభుత్వం విద్య, వైద్యం కోసం అధిక ప్రాధాన్యత నిస్తోందని రాష్ట్ర హోం శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులు రూ. 50 లక్షలతో మలకపల్లి గ్రామంలో నిర్మించే ఆస్పత్రి అదనపు గదుల నిర్మాణానికి మంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు అన్ని వైద్య సేవలు అందుబాటులోకి తెస్తుందని, మౌలిక వసతులు కూడా కల్పిస్తోందని అన్నారు. పి.ఎచ్ సి. డాక్టర్ మైఖేల్, తహసీల్దార్ టి.రాధిక మలకపల్లి సొసైటీ అధ్యక్షులు కుంటముక్కల కేశవ నారాయణ, సర్పంచ్ రాపాక రాజేశ్వరి, జడ్పీ వైస్ చైర్మన్ పోసిన శ్రీలేఖ, ఏఎంసీ చైర్మన్ వల్లభ శెట్టి శ్రీనివాస్, ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, ఎంపీటీసీలు పూడి దుర్గ, సూదిన అనంత లక్ష్మి, కనీస వేతన చట్ట సలహా సభ్యులు పుప్పాల వెంకటరావు, పోసిన శ్రీకృష్ణదేవరాయలు, ఎస్సీ సెల్ అధ్యక్షులు సిర్రా గంగారావు, సిర్రా గోపి, పిట్టా శ్రీనివాస్, వైకాపా ప్రచార కమిటీ కన్వీనర్ నామ ప్రకాశం, ఒనిమిరెడ్డి శ్రీనివాస్, తోట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దాతలు అభినందనీయులు

విశాలాంధ్ర - అనపర్తి : రోగులకు ఉపయోగించే వివిధ సామాగ్రిని దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ ఆసుపత్రికి అందజేయడం అభినందనీయమని ఏపీ శాసనసభ స్పీకర్ ప్రత్యేక అధికారి పడాల సత్యనారాయణ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో దాతల సమకూర్చిన రూ.56 వేలు విలువ చేసే స్ట్రెచర్, 8 బీపీ మిషన్లు, మూడు వీల్ చైర్లను సత్యనారాయణరెడ్డి, కృష్ణారెడ్డి చేతుల మీదుగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామ గుర్రెడ్డి, అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ తరుణ్‌కి అందజేశారు. ప్రభుత్వ నిధులతోపాటు దాతలు కూడా ముందుకొచ్చి సహకారం అందించడాన్ని డాక్టర్ గుర్రెడ్డి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు సత్తి వెంకటరెడ్డి, పార్టీ వాణిజ్య విభాగ అధ్యక్షులు సత్తి శ్రీనివాసరెడ్డి,వైస్ ఎంపీపీ కర్రి దాసు, సర్పంచ్ వారా కుమారి, ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి (పొలమూరు), దాత సత్తి పోతా రెడ్డి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బాల, గుండుపల్లి లక్ష్మీ దుర్గ, నిర్వహణ కమిటీ సభ్యులు చింతా శ్రీనివాసరెడ్డి, కోనాల శ్రీనివాసరెడ్డి (గుంటూరు శ్రీను),రాష్ట్ర బత్రాజు కార్పొరేషన్ డైరెక్టర్ షణ్ముఖ చిట్టి రాజు, పోలవరం ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ కాశీ విశ్వనాథం మృతి

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం కె నాయకంపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ మలి రెడ్డి మహాలక్ష్మి వరహాలు భర్త మలిరెడ్డి కాశీ విశ్వనాథం(56) నాలుగు రోజుల క్రితం పెద్దాపురం నుండి నాయకంపల్లి జగనన్న సురక్ష కార్యక్రమానికి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్ పై వెళ్తున్న విశ్వనాథంకు కుక్క అడ్డురావడంతో రోడ్డుపై పడిపోయారు. తలకు బలమైన గాయం కావడంతో కాకినాడ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు ఎస్సై గణేష్ కుమార్ తెలిపారు. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. సర్పంచ్ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లలో భాగంగా తన భార్యను సర్పంచ్‌గా గెలిపించి, ప్రజల యోగక్షేమాలు తెలుసుకుంటూ ప్రతినిత్యం ప్రజల్లో ఉంటూ వారికి కావలసిన వసతులను కల్పించిన మంచి నాయకుడిగా ప్రజల్లో మన్ననలు పొందారు. మండలంలోని నాయకులు, అభిమానులు ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వితరణ

విశాలాంధ్ర - గోపాలపురం : మండలంలోని వేళ్లచింతలగూడెంలో నివాసం ఉంటున్న చెరుకుమిల్లి వినయ్ శారీరక వికలాంగత కలిగి ట్రైసైకిల్ పై పాఠశాలకు వెళ్తుండేవాడు. వీరు ముగ్గురు అన్నదమ్ములు. వినయ్ పెద్దవాడు కాగా..మిగిలిన ఇద్దరిలో ఒకడు హైస్కూల్, మరొకరు ఎలి మెంటరీ స్కూల్‌లో చదువుతున్నారు. వీరి తల్లిదండ్రులు ఇద్దరూ మృతి చెందారు. అమ్మమ్మ దగ్గర ఉంటూ జీవనం కొనసాగిస్తూ విద్యనభ్యసిస్తున్నారు. దురదృష్ట వశాత్తు వినయ్ ఈ నెల 11న మృతి చెందాడు. అమ్మమ్మ పెన్షన్ డబ్బులతో కుటుంబాన్ని, పిల్లలను పోషిస్తోంది. సాయం కోసం ఎదురుచూస్తున్న ఆ కుటుంబానికి మానవత స్వచ్ఛంద సేవా ఆధ్వర్యంలో వేళ్ళ చింతలగూడెం గ్రామ సర్పంచ్ గోల్ల కుమార్, ఎంపీటీసీ సనమండ్ర లాజరు చేతుల మీదుగా మూడు వేల రూపాయలు నగదు, 25 కెజిల రైస్ ప్యాకెట్, నిత్యవసర సరుకులు,ఆర్థికసాయం అంద జేశారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం మానవతా అధ్యక్షులు ముప్పన కృపా వరప్రసాద రెడ్డి సెక్రటరీ ముప్పిడి అనుదుపు రెడ్డి , ఈసీ మెంబర్ కుక్కల కీర్తి కుమార్, సిఆర్పి కొయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణ ఆర్థిక పురోగతికి దోహదం

విశాలాంధ్ర - రాజానగరం : పేద,మధ్య తరగతి కుటుంబాల ఆర్థిక పురోగతికి కుట్టు శిక్షణ తరగతులు దోహదపతాయని డాక్టర్ వినయ్ సుంకర ఫౌండేషన్ అధినేత సుంకర వెంకటేశ్వరరావు అన్నారు. రాజమండ్రి పార్లమెంట్ పరిధిలోని కాపవరం గ్రామంలో సుంకర ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించిన ఉచిత టైలరింగ్ శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి.దీనిలో భాగంగా శిక్షణ పూర్తి చేసుకున్న సుమారు 70 మంది మహిళలకు ఆయనతో పాటు ఫౌండేషన్ ట్రస్టీలు చేతులు మీదగా ధ్రువపత్రాలు అందజేశారు. అనంతరం కౌమార దశ బాలికలకు వైద్యులు డాక్టర్ హేమ మాలిని ఆధ్వర్యంలో వ్యక్తి గత శుభ్రత, ఆరోగ్యం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్,తదితర అంశాలపై అవగాహన కల్పించారు.దీనిలో భాగంగా విద్యార్థులు,మహిళలు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీలు సుంకర నాగేశ్వరావు, సుంకర వీరాస్వామి,వినీల, వైద్యులు డాక్టర్ హేమ నళిని, గ్రామ సర్పంచ్ రమణ,ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌పై మండిపడ్డ వీర మహిళలు

విశాలాంధ్ర -ఉంగుటూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ వేదిక పై జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వ్యక్తి గత జీవితం పై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయటం సిగ్గు చేటు అని ఉంగుటూరు నియోజకవర్గ జనసేన పార్టీ వీర మహిళలు విమర్శించారు.

శనివారం ఉంగుటూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం వద్ద జనసేన పార్టీ వీరమహిళలు, నాయకులు పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధి చెప్పుకోవటా నికి ఏమి లేక ప్రతిపక్షాలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. ఒక ముఖ్యమంత్రి స్థాయిలో వుండి దిగజారుడు వ్యాఖ్యలు సరికాదని తెలిపారు. ఈ ప్రభుత్వానికి ప్రజల్లో వచ్చే వ్యతిరేకత చూసి వారిలో భయం పుట్టిందని, జనసేన పార్టీకి ప్రజల్లో వచ్చే ఆదరణ ఓర్వలేక ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు పంది రాంబాబు, భీమడోలు మండల జనసేన పార్టీ అధ్యక్షులు ప్రత్తి మదన్, వీర మహిళలు చిత్తూరి పార్వతి, అంబటి మాధవి, నిమ్మల మౌనిక, భీమన దుర్గా పల్లవి, వెజ్జు శేషరత్నం,కోటిపల్లి వెంకట పద్మ,తోట ధనలక్ష్మి,తోట శ్రీను,సూరత్తుల అయ్యప్ప,తాడీశెట్టి శివ ప్రసాద్, మద్దాల ఉమ తదితరులు పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీని పరామర్శించిన గుడాల గోపి

విశాలాంధ్ర - యలమంచిలి: పాలకొల్లు నియోజకవర్గం యలమంచిలి మండలం కనకాయలంక గ్రామంలో వైస్ ఎంపీపీ గొల్లపల్లి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సను చేయించు కున్నారు. ఈవిషయం తెలుసుకొన్న పాలకొల్లు వైసీపి నియోజకవర్గ ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) బాధితుడి ఇంటికి స్వయంగా వెళ్లి పరామర్శించారు. వైస్ ఎంపీపీ గొల్లపల్లి శ్రీనివాస్ కు కొంత ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు, ఉచ్చుల స్టాలిన్ బాబు, గ్రామ సర్పంచ్ మద్దా శ్రీనివాస్, జవగల సువర్ణరాజు, కుక్కల బాలచంద్ర, కళ్యాణం గంగాధర్, విపర్తి నవీన్, నెల్లి ఆనంద్, మోకా ప్రేమచంద్, మందా హరికుమర్, లంక చిరంజీవి, పులి సుబ్రమణ్యం, వీర ఉమాశంకర్, అనిశెట్టి ధర్మారావు, బొంతు వెంకట కర్ణారెడ్డి రెడ్డి, దీపాటి ప్రకాష్, గన్నాబొత్తుల ఏసుబాబు, శీలం వీరబాబు, వలవల ధర్మరావు, పొత్తూరి శ్రీనివాసరాజు, తోటకూర సత్యనారాయణ రాజు, పాలపర్తి సందీప్, నర్సింహామూర్తి, శ్రీధర్, కనకాయలంక గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చంద్రబాబు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

విశాలాంధ్ర-టి.నరసాపురం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరుతూ టి నరసాపురం మండలం బందంచర్ల గ్రామంలో లోకేష్ సేవాదళ్ నాయకులు ఘంటా సతీష్ ఆధ్వర్యంలో శనివారం రాజమండ్రి సెంట్రల్‌జైలు సూపరింటెం డెంట్‌కు మహిళలు పోస్టు కార్డులు వ్రాసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసారని తెలిపారు. జగన్మోహనరెడ్డి ప్రజా క్షేత్రంలో మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. చంద్రబాబు నిర్దోషిగా బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

లోటస్ స్కూల్ విద్యార్థి భార్గవ్ అండర్ 17 ఫుట్ బాల్ గేమ్‌కు ఎంపిక

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లి లోటస్ స్కూల్ లో 9 వ తరగతి చదువుతున్న వి.భార్గవ్ అండర్17 ఫుట్ బాల్ గేమ్ కు ఎంపిక అయ్యాడని పి.ఇ.టి. సిరిపురం గణేష్ తెలిపారు. నల్లజర్ల మండలం దేవరపల్లి గవర్నమెంట్ హై స్కూల్లో అండర్ 17 ఫుట్ బాల్ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పోటీలు జరగాయి. ఈ పోటీలలో 170 మంది పాల్గొనగా 17 మంది విద్యార్థులు ఎంపికైనారని వారిలో లోటస్ స్కూల్ నుండి 9 వ తరగతి చదువుతున్న వి.భార్గవ్ ఒకరని పి. ఈ.టి.శిరవరపు గణేష్ తెలిపారు. ఇలా ఎంపికైన విద్యార్థులు నవంబర్ నెలలో కర్నూల్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని గణేష్ తెలిపారు. సామాన్య మధ్యతరగతి కుటుంబానికి చెందిన వి.భార్గవ్ తండ్రి వ్యవసాయదారు దు కాగా తల్లి గృహిణిగా ఉంటుందన్నారు. లోటస్ స్కూల్ నుండి అండర్17 ఫుట్ బాల్ గేమ్ కు ఎంపిక అయిన భార్గవ్ ను స్కూల్ కరస్పాండెంట్ బొలిశెట్టి రాజేష్, ప్రిన్సిపాల్ ఎన్.ఉమా శ్రీనివాస్ స్కూల్ స్టాఫ్ అభినందించారు.

అంగన్వాడీ కేంద్రానికి కుక్కర్ వితరణ

విశాలాంధ్ర - పాలకొల్లు: పోడూరు మండలం జిన్నూరు గ్రామంలో మనకోసం మనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక నరసింహారావు పేట లో ఉన్న అంగన్వాడీ కేంద్రానికి ప్రెషర్ కుక్కర్ ను అందజేశారు. సంస్థ అధ్యక్షుడు పడాల పెద్దిరాజు చేతుల మీదుగా ఈ కుక్కర్ ను అంగన్వాడీ టీచర్ సూర్యకుమారికి అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని పెద్దిరాజు అన్నారు. మనకోసం మనం సభ్యులు పాల్గొన్నారు.

గౌడ సంఘ బలోపేతమే లక్ష్యం

విశాలాంధ్ర - మండవల్లి: గౌడ సంఘం సంఘటితంగా ఉంటూ సంఘాన్ని బలోపేతం చేసుకుంటే ఆర్థికంగా, సామాజికంగా, రాజకీ యంగా అభివృద్ధి చెందుతామని గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోసిన చెంచు రామారావు పేర్కొన్నారు. లోగుమిడిలో నియోజకవర్గ నాలుగు మండలాల నూతన కార్యవర్గ ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడిగా జోగి సురేష్, అధ్యక్షుడిగా పోలగని నాగరాజు, కైకలూరు మండల అధ్యక్షుడుగా కట్టా నాగబాబు, మండవల్లి మండల అధ్యక్షుడిగా బుర్ర సత్యనారాయణ, ముదినేపల్లి మండల అధ్యక్షుడిగా పరస కనకారావు కలిదిండి మండల అధ్యక్షుడిగా కట్ట పాండులను ఏకగ్రీవంగా రాష్ట్ర కార్యవర్గం ఎంపిక చేసింది. ప్రభుత్వ సహకారం లేకపోయినా 13 జిల్లాల్లోని గౌడ సంఘం అభివృద్ధికి నాయకులు ఎంతో కృషి చేస్తున్నారని వివరించారు. ఇందులో భాగంగా రూ.6 కోట్లతో అమరావతిలో ప్రత్యేకంగా హాస్టల్లో నిర్మిస్తున్నట్లు గీతం కార్మికులు ప్రమాదంలో మృతి చెందితే గౌడు బందు కింద సహాయాన్ని ఇస్తున్నట్లు ఇందుకోసం రూ. 50 లక్షలు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర నాయకులు బొర్ర చలమయ్య, పరసా ఏడుకొండలు, వీరమల్లు నరసింహారావు, మరీదు నాగయ్య, బొల్ల శ్యామల రాజు గౌడ్, కట్టా నాగరాజుగౌడ్, మోదుగమూడి లక్ష్మణరావు 4 మండలాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదల కోరుతూ పూజలు

విశాలాంధ్ర-ఆకివీడు : తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుపై మోపిన అక్రమ కేసులు తొలగి మచ్చలేని చంద్రుడిలాగా బయటకు రావాలని కోరుతూ శనివారం ఆకివీడు స్థానిక ఆనాల చెరువు గట్టు వద్ద ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో తెలుగు మహిళలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోటుపల్లి రామవరప్రసాద్, పట్టణ అధ్యక్షులు బొల్లా వెంకట్రావు, బొచ్చు సరళ కుమారి, బొర్రా సుజాత, కిమిడి అరుణ కుమారి నాగరాజు, బొల్లా వీర శ్వేత శేషుబాబు, చొక్కాకు మహేశ్వరి, చిన్నారి బిబి, బత్తుల శ్యామల, ఇల్లాపు కృష్ణవేణి, నౌకట్ల రామారావు, దుబా సురేష్, పమ్ము అజ్మల్, జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీల్లో రామశింగవరం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థుల సత్తా

విశాలాంధ్ర -పెదవేగి: జిల్లా స్థాయి త్రోబాల్ ఎంపిక పోటీలో పెదవేగి మండలం రామశింగవరం జడ్పిహెచ్ఎస్ విద్యార్థులు సత్తాచాటారు. అండర్ 14, 17 విభాగాల్లో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 12, 13 తేదీల్లో తణుకులో జిల్లా స్థాయి ఎంపిక పోటీలు హెూరాహెూరీగా సాగాయి. అండర్ 14 విభాగంలో పాఠశాలకు చెందిన చలమాల దివ్యశ్రీ, అండర్ 17 విభాగంలో దుక్కిపాటి సంజనలు అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన పిడి జమ్మా రామకృష్ణలను శనివారం పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టివి పద్మావతి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పరసా నాగార్జున, వెలివెల శ్రీను, మేకా లక్ష్మీనారాయణ, నీలిమ, మురళి తదితరులు పాల్గొని విద్యార్థు లకు అభినందనలు తెలిపారు.

విద్యుత్ నిరాటంకంగా సరఫరా చేయాలని ధర్నా

విశాలాంధ్ర - జీలుగుమిల్లి: మండలంలోని పి.నారాయణపురం సబ్ స్టేషన్ వద్ద శనివారం రైతులు ఆందోళన చేపట్టారు. విద్యుత్తును సక్రమంగా సరఫరా చేయాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు మాట్లాడుతూ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. నిరంతరాయంగా 9 గంటల విద్యుత్తు సరఫరా చేయాలని ఆయన కోరారు. అప్రకటిత విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని ఆయన అన్నారు. టొబాకో వేరుశనగ వరి పంటలు రైతులు లక్షలాది రూపాయల పెట్టుబడులు పెట్టి పంటలు పండిస్తున్నారని అన్నారు. ఇప్పటికే వర్షాలు పడక పంటలు ఎండిపోతున్నాయని ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్న తమకు విద్యుత్ కోతలు కూడా అధికమవడంతో తమ పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి వెంటనే తమ పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.

చంద్రబాబు అబద్దాల కోరు

విశాలాంధ్ర-ఆకివీడు : ప్రజలకు అబద్ధాలు, మాయ మాటలు చెప్పి మభ్య పెట్టడంలో తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్ర బాబును మించిన వారు లేరని డిసిసిబి చైర్మన్, ఉండి నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ పివీ ఎల్ నరసింహారాజు అన్నారు. శనివారం స్థానిక రైస్ మిల్లర్స్ ఫంక్షన్ హాల్ లో ఆకివీడు మండల స్థాయిలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు జడ్పీటీసీ యండగండి శ్రీను మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే రాష్ట్రానికి జగన్ కావాలని అన్నారు. ఎంపీపీ కటారి జయలక్ష్మి, ఆకివీడు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ షేక్ రసూల్ బీబీ హుస్సేన్, ఆకివీడు నగర పంచాయితీ చైర్మన్ జామి హైమావతి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేయలేని విధంగా బీసీలకు పెద్దపీట వేసి బీసీలకు అండగా ముఖ్యమంత్రి జగన్ నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ బ్యాంక్ చైర్మన్ కేశిరెడ్డి మురళి, రైతు నాయకులు నంద్యాల లక్ష్మీ సీతారామయ్య, మోటుపల్లి గంగాధర్, ఆకివీడు మండల అధ్యక్షులు అన్యం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రంధి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర- వీరవాసరం: బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే పార్టీ ఒక్క వైసిపి మాత్రమేనని, అటువంటి పార్టీలో ఎమ్మెల్యేగా ఉంటూ నిరంతరం నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం పరితపించే వ్యక్తి గ్రంధి శ్రీనివాస్ అని ఎమ్మెల్యే తనయుడు గ్రంధి రవితేజ తెలిపారు. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా స్థానిక తూర్పు చెర్వు సెంటర్ లో మండల పార్టీ ఆధ్వర్యంలో మండల కన్వీనర్ కడలి ధర్మారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.మరో ముఖ్య అతిథి ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజక వర్గ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ హయాంలో నియోజక వర్గం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ మహెూన్నత వ్యక్తి, ప్రజల మనిషి, నిత్యం పేదప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలను తెలుసుకుని సమస్యలను పరిష్కరించి నియోజక వర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. అంతకుముందు కేకును కట్ చేసి గ్రంధికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన మహిళలకు చీరలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కోటిపల్లి బాబు, జేసిఎస్ కన్వీనర్, మాజీ జడ్పిటిసి మానుకొండ ప్రదీప్ కుమార్, సంచార జాతుల జిల్లా అధ్యక్షులు,విద్యాకమిటీ చైర్మన్ చుండూరి ముసలయ్య, సర్పంచ్ లు చికిలే మంగతాయారు, గెడ్డం భారతి, సైదు శ్రీనివాస్, వీరవల్లి శ్రీనివాస్, నాగరాజు శ్రీనివాసరాజు, గోపీరాజు, గెడ్డం భాస్కరరావు,మద్దాల బాబులు, నూకల కనకారావు, మద్దాల మురళి, ఇతర వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

దేవీ శరన్నవరాత్రి మహెూత్సవాలకు సర్వం సిద్ధమైన వాసవి మాత ఆలయం

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో 56వ శ్రీదేవి శరన్నవరాత్రి మహెూత్సవాలు ఎంతో అందంగా వైభవంగా నిర్వహిస్తున్నామని, పట్టణ ప్రజలందరూ అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని తాడేపల్లిగూడెం శ్రీ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు అన్నారు. గడిచిన మూడు సంవత్సరాల కాలంలో ఎంతో ఆధునీకరణ అభివృద్ధి సహాయ కార్యక్రమాలు నిర్వహించమని ప్రకటనలో తెలియజేశారు. ఆర్యవైశ్య సంఘం పూర్వాధ్యక్షులు మరియు ఉత్సవ కమిటీ అధ్యక్షులు పబిలిశెట్టి నటరాజ్ మాట్లాడుతూ గౌరవ అధ్యక్షుడు మారం వెంకటేశ్వరరావు సహాయ సహకారాలతో ఈ సంవత్సరం అమ్మవారి ఆలయాన్ని అన్ని విధాల ఆధునీకరించామని బ్రహ్మశ్రీ కొంపెల్ల శ్రీరామచంద్రమూర్తి రామం వారి ఆధ్వర్యంలో 20 వేద విద్వంసల పర్యవేక్షణలో ఈ దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ఈ పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ఈ కార్యక్రమం చేస్తున్నామని నటరాజ్ తెలియజేశారు.

పవన్‌పై వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-దేవరపల్లి : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉపసహరించుకోకపోతే జనసేన పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టి 2024 అసెంబ్లీ ఎన్నికల్లో మిమ్మల్ని ఇంటికి సాగనంపుతామని గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జి డి. సువర్ణరాజు రాజు పేర్కొన్నారు. దేవరపల్లిలో జనసేన పార్టీ కార్యాలయంలో జనసైనికులు వీర మహిళల ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సువర్ణ రాజు మాట్లాడుతూ సామర్లకోటలో జరిగిన సభలో పవన్ కళ్యాణ్ పై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు సమాజం తలదించుకునేలా ఉందని అన్నారు. రాజకీయరంగంలో ఉన్నవారు కేవలం రాజకీయాలే మాట్లాడాలని వ్యక్తిగత దూషణ పనికిరాదు అన్నారు. పవన్ కళ్యాణ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించు కోకపోతే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ సీనియర్ నేతలు అనిశెట్టి గంగరాజు, కంబాల సత్తిబాబు, పప్పు వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.

భక్త జనసంద్రంగా వాడపల్లి దివ్య క్షేత్రం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనానికి వస్తున్న భక్తుల సంఖ్య ఊహించని రీతిలో పెరుగుతోంది. ప్రతి శనివారం ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలిరావడం తెలిసిన విషయమే. ఏడు శనివారాల వాడపల్లి వెంకన్న దర్శనం. ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడి విశ్వవ్యాప్తం కావడంతో ఇటీవలి కాలంలో శనివారం వస్తున్న భక్తుల సంఖ్య భారీ స్థాయిలో ఉంటోంది. ఈ శనివారం అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయినప్పటికీ భక్తులపై ఆ ప్రభావం ఏ మాత్రం కనిపించలేదు. తెల్లవారుజామున అర్చకులు స్వామి వారికి తొలి హారతి సమర్పించిన అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. భక్తులు వేకువజాము నుంచే నాలుగు మాడ వీధుల్లో ప్రదక్షిణలు ప్రారంభించారు. దేవస్థానం చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, కార్యనిర్వహణాధికారి ముదునూరి సత్యనారాయణరాజు, ధర్మకర్తల మండలి సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసారు. భక్తులకు ప్రసాద వితరణ, భారీగా అన్న దానం చేసారు. శనివారం రోజున ప్రత్యేక దర్శనం ద్వారా ఆదాయం రు.6,46,600, అన్నప్రసాద విరాళం ఆదాయం రు.12,02,483, సేవలు వల్ల ఆదాయం రు.20,050లడ్డూ విక్రయిం రు.4,96,665, విరాళములు ద్వారా ఆదాయం రు.3,791, వెరసి రు.31,30,203లు ఆదాయం వచ్చినది అని ఆలయ ఈఓ సత్యనారాయణరాజు తెలిపారు.

వేలివెన్నులో బాబుతో నేను

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: నిడదవోలు మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి బూరుగుపల్లి శేషారావు ఆదేశాల మేరకు, చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రజలతో మమేకమై బాబుతో నేను కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉండ్రాజవరం మండలం టిడిపి అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ తెలిపారు. శనివారం మండలంలోని వేలివెన్ను లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తొలుత ప్రజా వేదిక నిర్వహించి, అనంతరం గ్రామంలోని వీధి వీధికి తిరిగి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నిరంకుశ విధానాలను ఎండగట్టేలా ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అత్తిలి సత్యనారాయణ, ఉప సర్పంచ్ బూరుగుపల్లి శ్రీనివాస్, కోమట్లపల్లి వెంకట సుబ్బారావు, ఎంపీటీసీ లు, వార్డ్ మెంబర్లు, తెలుగుదేశం, జనసేన పార్టీ ల మండల, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ యూనియన్ మహాసభలు

విశాలాంధ్ర - ముమ్మిడివరం : అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా మహాసభలు ఈనెల 19వ తేదీన మండపేట బాలు కన్వెన్షన్ హాల్లో జరుగుతాయని రాష్ట్ర సభ్యురాలు కే.కృష్ణవేణి తెలియజేశారు. ఈ మహాసభల్లో రాష్ట్ర అధ్యక్షురాలు బేబీ రాణి పాల్గొంటారని ఈ మహాసభలకు ప్రతి ఒక్కరు విచ్చేసి విజయవంతం చేయాలని ఆమె కోరారు.

మహాలయ అమావాస్య మహా అన్నదానం

విశాలాంధ్ర - తాళ్లపూడి : అన్ని అమావాస్యల లోకి మహాలయ అమావాస్య చాలా ప్రాధాన్యత గలది అని, మన పుట్టుకకు, వంశానికి మూలకారణమైన పితృదేవతలు భూలోకానికి వచ్చి మనం వారిపై చూపించే అభిమానాన్ని గౌరవాన్ని చూసి ఆశీర్వదించే రోజుగా పురాణాలు చెబుతున్నాయని, మహాలయ అమావాస్య రోజు శనివారం చేసే అన్నదానం పితృదేవతల కు తృప్తినిస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచారకులు పరస రాధాకృష్ణ పేర్కొన్నారు. మహాలయ అమావాస్య రోజున అన్నదానం ప్రాధాన్యతను గుర్తించి తాళ్లపూడి పుష్కర్ ఘాట్ వద్ద ఉన్న పురాతన గౌతమేశ్వర స్వామి వారి సన్నిధిలో శ్రీ గౌతమేశ్వర మరియు రమా సత్యనారాయణ స్వామి ఆలయ పరిరక్షణ మరియు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ర భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్థులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడి ఆరోగ్యంపై జగన్ కుట్ర

విశాలాంధ్ర - రావులపాలెం : చంద్రబాబునాయుడి ఆరోగ్యంపై జగన్ కుట్ర పన్నారని కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి బండారు సత్యానందరావు విమర్శించారు. రావులపాలెంమండలం ఊబలంక గ్రామంలో పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్న సత్యానందరావు మాట్లాడుతూ కక్ష సాధింపు చర్యలో భాగంగా అక్రమ అరెస్టు చేసిన చంద్రబాబు నాయుడిని అధికారం అడ్డుపెట్టుకుని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడి ఆరోగ్యం పట్ల ఆయన సతీమణి భువనేశ్వరి ఆందోళన చెందుతున్నా జగన్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ప్రవర్తిస్తున్నదని అన్నారు డాక్టర్లు విడుదల చేయాల్సిన హెల్త్ బులిటెన్ పోలీసు అధికారి సంతకంతో విడుదల చేయడం ఏంటని సత్యానందరావు ప్రశ్నించారు. తక్షణమే చంద్రబాబుకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిలువూరి సతీష్ రాజు, చింతా భాస్కరరెడ్డి, మేడపాటి గంగిరెడ్డి, దండు విజయరామరాజు, కాసురెడ్డి, శ్రీరామారెడ్డి పాల్గొన్నారు.

మద్యం హామీ మరిచిన జగన్మోహన్ రెడ్డి

విశాలాంధ్ర - అమలాపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దశలవారీగా మద్యం రద్దు చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేడు కల్తీ మద్యం మార్కెట్లో అమ్ముతూ నేడు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని జిల్లా అధ్యక్షుడు యాళ్ళ దొరబాబు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి జోనల్ ఇన్చార్జి కాశీ విశ్వనాథ్ రాజు ధ్వజమెత్తారు. అదేవిధంగా కల్తీ మద్యం వలన మద్యానికి బానిసైన కాయ కష్టం చేసుకునే బడుగు బలహీన, పేద ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, దశలవారీగా మద్యం రద్దు చేస్తారంటే ఫైవ్ స్టార్ స్థాయిలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేస్తారని అనుకున్నాం కానీ కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలను తీస్తుందని అనుకోలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. అదేవిధంగా రహదారులు అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేసిన జాతీయ రహదారులు తప్ప రాష్ట్ర ప్రభుత్వ రహదారులు అభివృద్ధిలో ఏమీ లేదని రాష్ట్ర రహదారులు గుంతలుగా మారాయని అన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు బిజెపి ప్రభుత్వ హస్తం ఉందని వైఎస్ఆర్ సీపీ చేస్తున్న ఆరోపణలులో ఏ మాత్రం వాస్తవం లేదని సీఐడీ అనేది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంటుందని అన్నారు, పంచాయితీ నిధులను ఏ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా దుర్వినియోగం చేసిందని ఎద్దేవా చేశారు. అదేవిధంగా శుక్రవారం తెలంగాణ పర్యటనలో ఉన్న కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను లోకేష్ కలవడం పట్ల బిజెపి ప్రభుత్వంతో కలిసి పని ఉందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మంత్రి సజ్జల రామకృష్ణ మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇటువంటి చౌకబారు ఆరోపణలు చేయడం సజ్జల రామకృష్ణకు తగదన్నారు, ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అయ్యాజీ వేమా మానేపల్లి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, అడబాల సత్యనారాయణ, రాష్ట్ర సీనియర్ నాయకులు ఎలిమినేటి మాలకొండయ్య, టీచర్స్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఇళ్ళ నారాయణ, జిల్లా పార్లమెంట్ ఇంచార్జ్ పొట్లూరు రామ్మోహన్ రావు, సీనియర్ నాయకులు ఆర్వి నాయుడు, రావూరి సుధా అనకాపల్లి జిల్లా ఇన్చార్జి కర్రీ చిట్టిబాబు, కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ చెకురి రమేష్ వర్మ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, జిల్లా ఉపాధ్యక్షుడు దూరి రాజేష్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చిలకామర్రి కస్తూరి, కిసాన్ మార్చ్ జిల్లా అధ్యక్షుడు విల్ల దొరబాబు, గనిశెట్టి వెంకటేశ్వరరావు, సలాది శేఖర్, ఎంద్ర బులి అబ్బులు, కోలా సత్యనారాయణ, కేవీవీ సాయిరాం, కర్రీ రాజు, సుంకర సాయి, ఈశ్వర్ గౌడ్, బొంతు శివాజీ, అడిగెల తేజ వెంకటేష్ పాల్గొన్నారు.

'సదా మీ సేవ సేవ' పౌష్టికాహార కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : నిరుపేద విద్యార్థులకు సదా మీ సేవలో వంటి స్వచ్ఛంద సంస్థ అందిస్తున్న సేవలు అమూల్యమైనవని అంతర్జాతీయ ఫొటోగ్రాఫర్ అవార్డు గ్రహీత సలాది కృష్ణ అన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండల కేంద్రమైన బజారువిధి రామాలయం వద్ద శనివారం సదా మీ సేవలో సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వి సోమేశ్వర రావు, జి సత్యానందం, బేరి రాంబాబు, శిరసాల మణికంఠ జ్యోతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పవన్‌పై అనుచిత వ్యాఖ్యలకు వినూత్న నిరసన

విశాలాంధ్ర - కొవ్వూరు : జనసేన అధినేత పవనకళ్యాణ్ పై జగన్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై తెలుగుదేశం, జనసేన నాయకులు మహిళా కార్యకర్తలు చీపుర్లతో నిరసన తెలియ చేశారు...ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం దోపిడీ రాజ్యం ఖభడ్దార్ జగన్ అంటూ నినాదలు చేశారు.. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమణి రామకృష్ణరావు, మాజీ ఎమ్మెల్యే,కొవ్వూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ టీవీ రామారావు జనసేన మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు త్వరగా కోలుకోవాలని పూజలు

విశాలాంధ్ర - ముమ్మిడివరం : రాజమండ్రి జైల్లో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న చంద్రబాబునాయుడు త్వరగా కోలుకోవాలని ఆయురారోగ్యా లతో ఉండాలని, అక్రమ కేసులు కొట్టివేయాలని నగర పంచాయతీ పరిధిలోని శ్రీ అభయాంజనేయ స్వామిఆలయంలో రాష్ట్ర తెలుగునాడు అంగన్వాడి, డ్వాక్రా సాధికార కమిటీ సెక్రటరీ వాసంశెట్టి అమ్మాజీ ఆధ్వర్యంలో మహిళా నాయకురాలు ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ చాలీసా పటించారు. ఈ కార్యక్రమంలో కుడిపూడి మల్లీశ్వరి, శ్రీలత, అరుణ్ కుమారి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మూడో రోజు నవగ్రహ హెూమం

విశాలాంధ్ర - జగ్గంపేట : టిడిపి అధినేత చంద్రబాబు ఆరోగ్యం మెరుగుపడాలని, త్వరగా విడుదల కావాలని జగ్గంపేటలో నిర్వహిస్తున్న నవగ్రహ హెూమం మూడోవ రోజుకు చేరుకుంది. టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ తలపెట్టిన తొమ్మిది రోజుల నవగ్రహ శాంతి హెూమంలో భాగంగా మూడవరోజు మల్లిశాల క్లస్టర్ ఇంచార్జ్ పైడిపాల సూరిబాబు దంపతులు హెూమం నిర్వహించారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ హాజరై ఈ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ న్యాయపోరాటం, ధర్మపోరాటంతో పాటు భగవంతుడి ఆశీస్సులతో చంద్రబాబు సత్య శీలుడుగా బయటికి రావాలని, ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలతో రాష్ట్రానికి మళ్ళీ ముఖ్యమంత్రి అవ్వాలని ఈ నవగ్రహ శాంతి హెూమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్‌విఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.